RBL BANK
apno ka bank

# సమీకృత అంబుడ్స్‌మన్ పథకము 2021 యొక్క ముఖ్యాంశాలు

2021, నవంబర్ 12 వ తేదీన భారతీయ రిజర్వు బ్యాంక్ చే సమీకృత అంబుడ్స్‌మన్ పథకము ప్రారంభించబడింది.

పథకం యొక్క కొన్ని ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- ఏ భాషలోనైనా ఫిర్యాదులను స్వీకరించి మరియు తొలి ప్రక్రియ చేపట్టడానికై ఆర్‌బిఐ వారిచే ఒక సెంట్రలైజ్డ్ రిసీట్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయబడింది.
- నిర్దిష్టంగా పేర్కొనబడిన మినహాయింపుల జాబితాతో, ఒక ఫిర్యాదును నింపడానికి ఆధారముగా 'సేవలో కొరత' అని ఈ పథకం నిర్వచిస్తుంది.
- ఈ క్రింది పరిస్థితిలో ఈ పథకం క్రింద ఒక ఫిర్యాదును దాఖలు చేయవచ్చు:
    - సంబంధిత నియంత్రణా ప్రతిపత్తి సంస్థకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయబడి ఉంటే, మరియు ఫిర్యాదు బ్యాంకుచే పూర్తిగా లేదా పాక్షికంగా తిరస్కరించబడి ఉంటే, మరియు సమాధానముతో ఫిర్యాదుదారు సంతృప్తి చెందకపోయి ఉంటే, లేదా
    - బ్యాంకు ఫిర్యాదును అందుకున్న తర్వాత 30 రోజుల లోపున ఫిర్యాదుదారు ఎటువంటి సమాధానమునూ అందుకోకపోయి ఉంటే
- ఫిర్యాదుదారుకు బ్యాంక్ నుండి జవాబు అందిన ఒక సంవత్సర కాలము లోపున, లేదా ఎటువంటి జవాబూ అందని చోట ఫిర్యాదును సమర్పించిన తేదీ నుండి ఒక సంవత్సరం మరియు 30 రోజుల లోపున ఫిర్యాదును చేయవచ్చు.
- ఈ క్రింది విషయాలకు సంబంధించి పథకం క్రింద బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ వారికి ఎటువంటి ఫిర్యాదునూ చేయకూడదు
    - అట్టి ఫిర్యాదు, అంబుడ్స్‌మన్ ముందు ఇప్పటికే-అపరిష్కృతంగా ఉన్న లేదా పరిష్కరించబడిన లేదా అంబుడ్స్‌మన్‌చే యోగ్యతల మేరకు వ్యవహరించబడిన అదే ఫిర్యాదు అయి ఉండకూడదు
    - ఏదైనా కోర్టు, ట్రిబ్యునల్ లేదా ఆర్బిట్రేటర్ లేదా ఏదేని ఇతర ఫోరమ్ లేదా ప్రాధికారము వద్ద పెండింగులో ఉంటే; లేదా, ఏదైనా కోర్టు, ట్రిబ్యునల్ లేదా ఆర్బిట్రేటర్ లేదా ఏదేని ఇతర ఫోరమ్ లేదా ప్రాధికారముచే యోగ్యతా ప్రాతిపదికన వ్యవహరించబడి ఉంటే
- ఫిర్యాదులను ఇక్కడ ఆన్‌లైన్ దాఖలు చేయడం కొనసాగించవచ్చు https://cms.rbi.org.in. ఫిర్యాదులను ఆ ఫార్మాట్‌లో, భారతీయ రిజర్వు బ్యాంకుచే ఏర్పరచబడియున్న సెంట్రలైజ్డ్ రిసీట్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్, 4వ ఫ్లోర్, సెక్టర్ 17, చండీఘర్ - 160017 వారికి భౌతిక రూపములో కూడా పంపించవచ్చు. అదనంగా, ఒక టోల్-ఫ్రీ నంబరు – 14448 తో ఒక సంప్రదింపు కేంద్రము
- ఆర్‌బిఐ వారిచే నిర్దిష్టంగా రూపొందించబడిన ఫార్మాట్‌లో కస్టమరు ఫిర్యాదును దాఖలు చేయవచ్చు
- మరిన్ని వివరాలకు, పథకం యొక్క ఒక నకలు బ్రాంచ్ మరియు ఆర్‌బిఐ వెబ్‌సైట్ మరియు CMS పోర్టల్ పైన అందుబాటులో ఉంది (https://cms.rbi.org.in).

ఆర్‌బిఎల్ బ్యాంక్

బ్రాంచ్ మేనేజరు

Copyright RBL Bank Ltd.